శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

# వార్త



## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం తాత్కాలిక రద్దు

**- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబర్ 26, ప్రభాతవార్త** 27న (సోమవారం) జరగాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని (గ్రీవెన్సు) తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మోంతా తుఫాన్ కారణంగా సోమవారం జిల్లాలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశమున్నందున ప్రజల నుండి వినతులను స్వీకరించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని తాత్కాలిక రద్దు చేశామన్నారు. అందువల్ల జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించగలరని విజ్ఞప్తి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## నేడు పాఠశాలలకు, జూనియర్ కళాశాలకు సెలవు

**జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబర్ 26, ప్రభాతవార్త** బంగాళాఖాతంలో ఏర్పడుతున్న మోంతా తుఫాను నేపథ్యంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున 27న (సోమవారం) అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలలు, అంగన్వాడీ పాఠశాలలకు, అలాగే అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, జూనియర్ కళాశాలకు సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్తర్వులను అన్ని రకాల పాఠశాలలు, జూనియర్ కళాశాలల యాజమాన్యాలు విధిగా అమలుచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## బీఆర్ నాయుడుతో బొల్లినేని ఆత్మీయ కలయిక



**వింజమూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త** తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బీఆర్ నాయుడుతో ఉదయగిరి తెలుగుదేశం మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం జాతీయ ఉపాధ్యక్షుడు బొల్లినేని వెంకట రామారావును తిరుపతిలోని ఆయన అతిథి గృహంలో దేవస్థానం చైర్మన్ బీఆర్ నాయుడు ఆత్మీయంగా కలిసి పలకరించారు. ఆయనతో పాటు ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే బొల్లినేని కృష్ణమనాయుడు తమిళనాడు బీజేపీ ఉపాధ్యక్షులు చక్రవర్తి, ప్రముఖ బిల్డర్ బొల్లినేని హజరత్ నాయుడు, బొల్లినేని హరిబాబు తదితరులు కలిసి సమకాలిన రాజకీయాలపై కొద్దిసేపు ఇష్టాగోష్టిగా ముచ్చటించారు.

## జలదంకి మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటన



**జలదంకి, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్లా ఆదివారం జలదంకి మండలంలో పర్యటించారు. ఇటీవల కురిసిన బారీవర్షాలకు మండలం లోని పలు వాగులు ఉదృతంగ ప్రవహించి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవడంతోపాటు చామదల నేరెళ్ళవాగు ఉదృతిలో ఓవ్యక్తి మృతిచెందిన నేపద్యంలో ఆయన కావలి ఆర్డిఓ వంశీకృష్ణతో కలసి పరిశీలించారు. ఈసందర్బంగ చామాదల నేరెళ్ళవాగు, కమ్మవారిపాళెం ఉబ్బలవాగు, కృష్ణాపాడు, సోమవరప్పాడు చెరువు అలుగువాగు, గోపన్నపాళెం సమీపంలోని ఊళ్ళవాగులను చూశాడు. ఈవాగులలో ఎంతమేర ప్రవాహం వుంటుంది. వాటి ప్రభావం ఆసందర్బంలో ప్రజలు ఎదుర్కొంటున్న కడగండ్లనుగూర్చి అదికారులను స్థానికులను అడిగితెలుసుకున్నారు. ఆయా సందర్బాలలో సంబందిత అదికారులు తీసుకోవాల్సిన చర్యలగూర్చి పలు సూచలను సలహాలు ఇచ్చారు. అయితే దీర్ఘకాలికంగ వున్న సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు సంబందిత వాగులపై బ్రిడ్జీలు నిర్మాణాలు ఒక్కటేమార్గమని కావున ప్రతిపాదనలు సిద్దంచేయాలని కలెక్టర్ ఆర్అండ్బి అదికారులకు ఆదేశించారు. చామాదల నేరెళ్ళవాగుకు సంబందించి ఇప్పటికే ప్రతిపాదనలు సిద్దమైన విషయాన్ని అదికారులు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. అలాగే గోపన్నపాళెం వాగుకు శాంక్షనింగ్ అయివుందని తెలిపారు. ఒకెభవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తకుం డ ఆర్అండ్బి, ఇరిగేషన్ శాఖల అదికారులకు పకడ్బంది చర్యలు తీసుకోవాలని ఆయన సూసించారు. ఆయన వెంట తహసిల్దార్ ప్రమీల, ఎంపిడిఓ బ్రహ్మయ్య, అన్నిశాఖల అదికారులతోపాటు జలదంకి సొసైటి అద్యక్షుడుకరియావుల అప్పలనాయుడు, టిడిపి నేతల ఎతిరుమలరెడ్డి, తదితరులు వున్నారు.

## నవంబర్ 6,7,8 వ తేదీల్లో కార్తీక మాస లక్ష దీపోత్సవం

- బ్రోచర్ ఆవిష్కరించిన నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతమ్మ దంపతులు
- వైభవంగా భూమి పూజ, గంజ ప్రతిష్ఠాపన కార్యక్రమం
- గత తొమ్మిదేళ్లుగా వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైభవోపేతంగా కార్తీక మాస లక్ష దీపోత్సవం
- పదో సంవత్సరంలోకి కార్తీక మాస లక్ష దీపోత్సవం కార్యక్రమ వివరాలు వెల్లడించిన వేమిరెడ్డి దంపతులు



**నెల్లూరు రూరల్, అక్టోబర్ 26, ప్రభాతవార్త** వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా వైభవోపేతంగా జరిగే కార్తీక మాస లక్ష దీపోత్సవ కార్యక్రమానికి అంకురార్పణ కార్యక్రమం ఘనంగా జరిగింది. నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి దంపతుల చేతుల మీదుగా ఆదివారం ఉదయం వీఆర్‌సీ మైందానంలో గుంజ ప్రతిష్ఠాపన, బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా భూమి పూజ చేసిన వీపీఆర్ దంపతులు.. అనంతరం గుంజును ప్రతిష్టించి కార్యక్రమానికి అంకురార్పణ చేశారు. అనంతరం కార్తీక మాస లక్ష దీపోత్సవ కార్యక్రమానికి సంబంధించి బ్రోచర్ ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ఈ ఏడాది వీఆర్‌సీ మైదానంలో నవంబర్ 6,7,8వ తేదీల్లో కార్తీక మాస లక్ష దీపోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. గత తొమ్మిది సంవత్సరాలుగా వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తుండడం ఆనందంగా ఉందన్నారు. ఈ ఏడాది పదో సంవత్సరం పూర్తి చేసుకుంటున్నట్లు వెల్లడించారు. కార్తీక మాసం అంటేనే హిందూ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన మాసమని, శివుడికి, మహా విష్ణువుకు అత్యంత ఇష్టమన్నారు. కార్తీక మాసం ఫలాలను ప్రజలందరికి చేర్చాలనే మంచి ఉద్దేశంతో లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని చెప్పారు. జిల్లా ప్రజలు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. 6వ తేదీ ఉదయం గణపతి పూజతో కార్యక్రమం ప్రారంభమ వుతుందని, అదే రోజు సాయంత్రం ఆధ్యాత్మిక వేత్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచనం ఉంటుందన్నారు. 2వ రోజు శ్రీ సచ్చిదానంద సరస్వతి మహా స్వామి వారి అనుగ్రహ భాషణం, 3వ రోజు శ్రీ రామానంద భారతి స్వాముల వారి అనుగ్రహ భాషణంతో పాటు శివపార్వతుల కళ్యాణ మహోత్సవంతో కార్యక్రమం ముగుస్తుందని చెప్పారు. కార్తీక మాస లక్ష దీపోత్సవంలో ఏటా ఒక శివాలయం, ఒక మహావిష్ణువు ఆలయ నమూనాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ ఏడాది ద్వారకాలో వెలసిన నాగేశ్వర జ్యోతిర్లింగ ఆలయ నమూనాను, అలాగే పండరీనాథ్ ఆలయ నమూనాను ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించారు. భక్తులు ఒక ఆధ్యాత్మిక సంతృప్తితో ఇక్కడ కార్తీక దీపాలు వెలిగించి స్వామివార్లకు దర్శనం చేసుకుని వెళ్లాలన్నదే తమ ఆకాంక్ష అని భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భగవంతుడి ఆశీస్సులు అందుకోవాలని కోరారు. కార్యక్రమంలో కార్తీక మాస లక్ష దీపోత్సవ నిర్వాహకులు భాస్కర్ శర్మ, ప్రభాకర్‌రావు, సునీల్ కుమార్, విజయ సారథి, టీడీపీ నాయకులు వంశీ కృష్ణారెడ్డి, కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్, గుడి హరి రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాల్లో కల్లా రక్తదానం గొప్పదానం : దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి





**సంగం అక్టోబర్ 26 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలో పోలీసుల అమరవీరుల దినోత్సవ వారోత్సవాల సందర్బంగా పోలీసులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతు అన్ని దానాల్లో కల్లా రక్తదానం చాలా గొప్పదానమని అన్నారు. రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన ఆత్మకూరు డివిజన్ పోలీసులను ప్రత్యేకంగా అభినందించారు. అత్యవసం సమయాల్లో ప్రజలు ప్రాణాలు కాపాడే శక్తి ఒక్క రక్తదానానికి మాత్రమే ఉందని అన్నారు. ప్రతి ఒక్కరు స్వచ్ఛంధంగా రక్తదానం చేసి ప్రజల ప్రాణాలు కాపాడి ప్రాణదాతలు కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఆర్డిఓ పావనీ, ఆత్మకూరు డిఎస్పి వేణుగోపాల్ , తాళ్లూరు గిరినాయుడు, కాటమరెడ్డి రవీంద్రరెడ్డి, టిడిపి మండలాద్యక్షులు బాణా శ్రీనివాసులురెడ్డి, సిఐ వేమారెడ్డి, ఎస్ఐ రాజేష్, టిడిపి నాయకులు కర్నాటి రవీంద్రరెడ్డి, సొసైటీ అద్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాసులుయాదవ్, డైరక్టర్లు పట్టాభిరామిరెడ్డి, జనార్దన్‌రెడ్డి, గునుపూడి గిరి, సీనియర్ నాయకులు వెంగారెడ్డిపాళెం సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి, నీటి సంఘం అద్యక్షులు సూరా శ్రీనివాసులురెడ్డి, జెండా దిబ్బ నాయకులు పవన్, తదితరులు పాల్గొన్నారు.

## రూ.95 కోట్లతో సర్వేపల్లి వ్యాప్తంగా త్రీఫేజ్ లైన్లు

- రైతులకు అందుబాటులో ట్రాన్స్ ఫార్మర్ రిపేరు షెడ్
- మూడు నెలల్లో పనులు పూర్తి.. లోఓల్టేజీ సమస్యకు సంపూర్ణ పరిష్కారం
- ఎస్ఈ రాఘవేంద్రంతో కలిసి షెడ్ ను ప్రారంభించిన సోమిరెడ్డి



**పొదలకూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త** విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల రిపేర్ షెడ్ పొదలకూరులోనే అందుబాటులోకి రావడం ఆనందదాయకమని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఎస్ఈ రాఘవేంద్రంతో కలిసి షెడ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడుతూ రూ. 95 కోట్లతో అన్ని సింగిల్ ఫేస్ లైన్లను సర్వేపల్లి వ్యాప్తంగా త్రీఫేజ్ లైన్లుగా మారుస్తున్నట్లు, మూడు నెలలో పనులు పూర్తి కానున్నట్లు తెలిపారు. గతంలో నెల్లూరు, గూడూరులకు ట్రాన్స్ ఫార్మర్లు తీసుకెళ్లి రిపేరు చేయించుకుని తీసుకురావడం చాలా క్లిష్టంగా ఉండేదని, ఇప్పుడు ఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో రైతులకు అందుబాటుగా పొదలకూరులోనే రిపేర్ షెడ్ అందుబాటులోకి తెచ్చారన్నారు. కలువాయి, మనుబోలు, రాపూరు, సైదాపురం, పొదలకూరు మండలాలకు సంబంధించి ఈ షెడ్ చాలా అనుకూలంగా మారుతుందన్నారు. ఈ షెడ్‌లో నెలకు 100కు పైగా ట్రాన్స్ ఫార్మర్లు రిపేరు చేసే సౌకర్యం ఉంటుందన్నారు. బీఓటీ విధానంలో కాంట్రాక్టర్ నిర్వహించే ఈ షెడ్డును ఐదేళ్ల తర్వాత ప్రభుత్వానికి అప్పగిస్తారని అన్నారు. పొదలకూరు పై తాను ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని ఎమ్మెల్యే అన్నారు. అన్ని విధాలుగా పొదలకూరు కూడలిగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఇప్పటికే పొదలకూరులో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేశామని, పొదలకూరుతో పాటు సంగం, మనుబోలు, చేజర్ల, రాపూరు, సైదాపురం మండలాల ప్రజలు ఇక్కడ వైద్యసేవలు పొందుతున్నారు. త్రీఫేజ్ కరెంట్‌తో రైతులు, ప్రజలకు లోఓల్టేజీ కష్టాలు తీరిపోయి నాణ్యమైన విద్యుత్ సరఫరా అవుతుందన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్న విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలిపారు.

## మోంతా తుఫాన్‌ను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాం

- 144 రిలీఫ్ కేంద్రాలు, ఎన్ డి ఆర్ ఎఫ్ ఒకటి, ఎస్ డి ఆర్ ఎఫ్ ఒక బృందాన్ని సిద్ధంగా ఉంచాం
- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** బంగాళాఖాతంలో ఏర్పడుతున్న మోంతా తుఫాను నేపథ్యంలో దానిని ఎదుర్కొనేందుకు పూర్తి స్థాయి ముందస్తు చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల పేర్కొన్నారు. ఈ మేరకు మోంతా తుఫాన్‌ను ఎదుర్కొనేందుకు తీసుకున్న ముందస్తు చర్యలపై ఆదివారం కలెక్టర్ ఒక ప్రకటనలో వివరించారు. జిల్లాలో 9 తీర మండలాలు ఉండగా, వీటిలో 42 సెన్సిటివ్ గ్రామాలు, 166 హాబిటేషన్లు గుర్తించామన్నారు. తుఫాన్ ప్రభావం సమయంలో ప్రజలకు సురక్షిత ఆశ్రయం కల్పించేందుకు 144 రిలీఫ్ సెంటర్లను సిద్ధం చేసినట్లు తెలిపారు. అక్టోబర్ 25న తహశీల్దార్లు, ఎంపీడీవోలు ఈ కేంద్రాలను పరిశీలించారని, అన్ని సెంటర్లు అక్టోబర్ 26 రాత్రి (ఆదివారం) 8 గంటలలోగా పూర్తిగా కార్యాచరణలోకి వస్తాయని కలెక్టర్ తెలిపారు. అవసరమైతే ఈ రిలీఫ్ కేంద్రాలను ఉపయోగించుకుంటామని తెలిపారు. జాతీయ, రాష్ట్ర రహదారుల్లో 27 ప్రదేశాలు, రైల్వే మార్గాల్లో 16 ప్రదేశాలు వరదలకు లోనయ్యే అవకాశం ఉందని గుర్తించినట్లు చెప్పారు. 377 చౌక దుకాణాలతో రిలీఫ్ సెంటర్లను అనుసంధానించి, అవసరమైన పిడిఎస్ బియ్యం సరఫరా దాదాపు పూర్తయిందని తెలిపారు. తుఫాన్ సమయంలో గర్భిణులు, పాలిచ్చే తల్లులు, వృద్ధులు సురక్షితంగా ఉండేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని కలెక్టర్ చెప్పారు. వచ్చే వారం రోజుల్లో ప్రసవ తేదీ ఉన్న 312 మంది గర్భిణులను గుర్తించామని, అందులో 45 మంది అధిక ప్రమాద గర్భధారణ గలవారికి రవాణా సౌకర్యంతో ఆసుపత్రికి అనుసంధానం పూర్తి చేసినట్లు తెలిపారు. సెన్సిటివ్ ప్రాంతాల్లో కూరగాయలు అందుబాటులో ఉంచేందుకు 82 డీసెంట్రలైజ్డ్ రైతు బజార్లు ఏర్పాటు చేశామని, విజయ డెయిరీ ద్వారా పాలు సరఫరా నిరాటంకంగా కొనసాగుతుందని ఆయన చెప్పారు. తాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా డీటీఆర్‌లు, కండక్టర్స్‌లను డీసెంట్రలైజ్డ్ విధానంలో సిద్ధంగా ఉంచగా, 35 సీపీడబ్ల్యుఎస్ పథకాలకి బ్యాకప్ పవర్ ఏర్పాటు చేసినట్లు, 823 ఓవర్‌హెడ్ ట్యాంకుల్లో క్లోరినేషన్ పూర్తి చేశామని తెలిపారు. తాగునీటి సరఫరాకై 800 ఆర్వో ప్లాంట్లు సిద్ధంగా ఉన్నాయని, అలాగ్ 40 వేల నీటి క్యాన్లు సేకరించి అందుబాటులో ఉంచామన్నారు. ప్రతి గ్రామంలో మురికినీటి నిల్వలు, వ్యాధులు వ్యాప్తి చెందకుండా బ్లీచింగ్ పౌడర్, హైపోక్లోరైట్ ద్రావణం, (ఎన్ఏఓసిఐ సొల్యూషన్), చీపుర్లు అందుబాటులో ఉంచామని కలెక్టర్ పేర్కొన్నారు. సోమశిల, కండలేరు ప్రాజెక్టులలో నీటి ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లోలను రియల్‌టైమ్‌లో మానిటర్ చేస్తున్నామని తెలిపారు. పెన్నా నది పరివాహక సమీప ప్రాంతాల్లో వరదలు ప్రభావం చూపే 40 సున్నిత ప్రదేశాలను గుర్తించి తాత్కాలిక మరమ్మత్తు పనులు జరుగుతున్నాయని వివరించారు. బీఎస్ఎన్ఎల్, జియో, ఎయిర్ టెల్, సంస్థలతో సమావేశం నిర్వహించి, 2100 మొబైల్ టవర్స్‌కు పవర్ బ్యాకప్ ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రతి మండలానికి ప్రత్యేక అధికారులను నియమించామన్నారు. నెల్లూరులో ఒక ఎన్‌డిఆర్ఎఫ్ (ఎస్‌డిఆర్ఎఫ్) బృందం, కావలిలో ఒక ఎస్‌డిఆర్ఎఫ్ (ఎస్‌డిఆర్ఎఫ్) బృందాన్ని సిద్ధంగా ఉంచామని, అవసరమైతే వారి సేవలను వినియోగించుకుంటామని కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆ ప్రకటనలో తెలిపారు.

## రక్తదానం చేయడం అనేది మరొకరికి ప్రాణదానంతో సమానం



**కోవూరు, అక్టోబరు 26 ప్రభాతవార్త :** సమాజ రక్షణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరులకు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఘన నివాళులర్పించారు. ఈ సందర్బంగా కోవూరు పోలీస్‌స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ శాంతి భద్రతల రక్షణలో అశువులు బాసిన పోలీసుల త్యాగాలు ఎనలేనివన్నారు. ఒక యూనిట్ రక్తంతో మరో ముగ్గురు ప్రాణాలను రక్షించవచ్చనే సత్యాన్ని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలన్నారు. ఈ రక్తదాన శిబిరంలో కోవూరు నియోజకవర్గ వ్యాప్తంగా రక్తదానం చేయడానికి వచ్చిన యువతను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. రక్తదానం చేస్తున్న ప్రతి ఒక్కరిని ఒక ప్రాణదాతగా ఈ సందర్బంగా ఆమె కొనియాడారు. సేవా భావంతో రక్తదానం చేస్తున్న రక్తదాతలను గుర్తు పెట్టుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రక్తదానం చేయడం అనేది ఒక సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ తీసుకోవాలని ఈ సందర్బంగా ఆమె పేర్కొన్నారు. సకాలంలో రక్తం అందక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని, అటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా రక్తదానం చేయాలని ఈ సందర్బంగా ఆమె పేర్కొన్నారు. కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి రక్తదానం చేయడం పట్ల ఆయనను, పోలీసులను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో రూరల్ డీఎస్పీ జి. శ్రీనివాసరావు, సీఐలు సురేంద్రబాబు, శ్రీనివాసులురెడ్డి, కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో ఉన్న ఎస్సైలతో పాటు పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, గ్రామ సర్పంచ్ విజయ, మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు జెట్టి మదన్‌మోహన్‌రెడ్డి, ఇంతా మల్లారెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ శ్యామ్ సుందర్‌రెడ్డి, బాల రవి, సీహెచ్ పెంచలయ్య, చిన్నయ్య, రమేష్ యాదవ్, ఐదు మండలాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## పోలీస్ అమరవీరుల జ్ఞాపకార్థం రక్తదాన శిబిరం ఏర్పాటు




**మనుబోలు అక్టోబర్ 26 ప్రభాతవార్త** పోలీసుల రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం హర్షదాయకమని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకోని ఆదివారం మనుబోలులోని సిఆర్ఆర్ కళ్యాణ మండపంలో ఎస్ఐ శివరాకేష్ ఆద్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరాన్ని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు రక్తదాన శిబిరంలో 500 మంది కిపైగా రక్తదానం చేసిన వారిని అబినందించారు. అనంతరం డిఎస్‌పి శ్రీనివాసరావు మాట్లాడుతు మనుబోలు ఎస్ఐ శివరాకేష్ వెంకటాచలం సిఐ సుబ్బారావు ఆద్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి రక్తంతో ప్రాణం పోస్తారని అన్నారు. ఈకార్యక్రమం విజయవంతం అయ్యేందుకు కృషి చేసిన నాయకులకు ప్రజలకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో పొదలకూరు సిఐ శివరామకృష్ణారెడ్డి, మనుబోలు పోలీసులు నోవా బ్లడ్ బ్యాంకు డాక్టర్ ప్రసాద్, టిడిపినాయకులు ఏఎంసి చైర్మన్‌గాలి రామకృష్ణారెడ్డి, టిడిపి మండల అద్యక్షులు పొన్నూరు రామకృష్ణయ్య, పద్మనాభరెడ్డి, సాని వెంకటరమణయ్య, శివుడు రాజా గౌడ్, పచ్చిపాల రామిరెడ్డి, పొన్నూరు అశోక్, చిట్టిబాబు, జనసేన పార్టీనాయకులు పెనుబాక ప్రసాద్, మహేష్, జాకీర్ ఖాదర్‌వల్లీ శ్రీసేవానాదమ్ ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యూచర్ లెర్నింగ్ ఏఐ పై అవగాహన సదస్సు



**నెల్లూరు సిటీ, అక్టోబర్ 26, ప్రభాతవార్త** భవిష్యత్తులో ఏఐ, ఎంఎల్,ఎన్ఎల్ టెక్నా లజీ పై ఆదివారం నగరంలోని మినర్వా గ్రాండ్ హోటల్‌లో నిర్వహించిన అవగాహన సదస్సులో ఎంఎన్ఆర్ సంస్థ సీఈఓ, ఫౌండర్ నరేంద్రరెడ్డి, ఏఐ టెక్నాలజీ ఎక్స్పర్ట్ తౌసీఫ్ అహ్మద్‌లుపాల్గొని విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు అవ గాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఏఐ ద్వా రా 6 నుండి 10వ తరగతి విద్యార్థులు ఆధర్ డిస్ట్రక్షన్స్‌కి పోకుండా చదువు మాత్రమే చూపిస్తూ ప్రతిక్షణం మానిటర్ చేస్తూంటుందని, ఒకవేళ స్టూడెంట్స్ చదువు మీద ఏకాగ్రత లేకుండా అదర్ యావిగే షన్‌కి వెళ్ళినప్పుడు తల్లిదండ్రులకు, టీచర్లకు నోటిఫికేషన్ పంపుతుం దన్నారు. మిగతా ఏఐ యాప్స్ 80 శాతం డేటా మాత్రమే ఇస్తాయని, ఈ ఏఐ యాప్ 100% శాతండేటా అందిస్తుందన్నారు. ఈ ఏఐఅందించేది డేటా ప్రతి ఒక్కరికి అర్థమయ్యే విధంగా చేయబడిందన్నారు. ఏఐ డేటా నుండి సెక్యూర్,అతంటికేట్ ఓటీపీ ద్వారా పనిచేస్తుందన్నారు. ఈ ఏఐ, ఎంఎల్, ఎన్ ఎల్ టెక్నాలజీ యొక్క ఉపయోగాలను అందరికీ అర్థమయ్యే విధంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా ఆపరేషన్ మేనేజర్ దేవదాస్, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు అన్వర్‌భాష,రామకృష్ణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ చిల్లర శశిధర్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా సంయుక్త కార్యాలయంలో భోజనం ఏర్పాటు




**కావలి, అక్టోబర్ 26, ప్రభాతవార్త:** పట్టణం కర్నాటి మల్టీ స్పెషాలిటీ హాస్ప టల్ వైద్యులు డాక్టర్ కర్నాటి రోహిత్ ,డా క్టర్ కర్నాటి. నాగభార్గవి దంపతుల కు మార్తె కర్నాటి.అనూరాధ వాసుకి మూ డవ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం కావలి పట్టణం తుఫాన్‌నగర్‌లోని సం యుక్త సేవా సంస్థ సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు విందు భోజనం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ కర్నాటి రోహిత్ మా ట్లాడారు గత పది సంవత్సరాల క్రితం సంయుక్త సేవా సంస్థ సభ్యులుగా చేరి పేదలకు సేవలు అందిస్తూ ఉన్నామని తెలియజేశారు. అలాగే తమ ఇంట్లో జరిగే ప్రతి శుభకార్యాన్ని పురస్కరించుకుని సంయుక్త సేవా సంస్థ ద్వారా పేదలకు సేవలందిస్తూ ఉన్నామని తెలిపారు.తన కుమార్తె కర్నాటి అనురాధ వాసుకి జన్మ దినాన్ని పురస్కరించుకుని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. సంయుక్త సేవా సంస్థ ద్వారా నిరంతరం చేస్తు న్న సేవలను ప్రత్యేకంగా అభినందించారు.సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ నేడు సంస్థ సంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేసిన దాతలు డాక్టర్ రోహిత్,డా క్టర్ నాగ భార్గవి దంపతులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు. పుట్టినరోజు జరుపుకుంటున్న అనురాధ వాసుకికి సంయుక్త సేవా సంస్థ ద్వారా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని తెలిపారు.

## డాక్యుమెంట్ రైటర్స్ అధ్యక్షులు నాగరాజు మృతి



**కావలి, అక్టోబర్ 26, ప్రభాతవార్త:** కావలి డాక్యుమెంట్ రైటర్ అసోసియేషన్ అధ్య క్షులు సీనియర్ డాక్యుమెంట్ రైటర్ చలంచర్ల వెంకటరమణ నాగరాజు కుమార్(60) అనారోగ్యంతో నెల్లూరు అపోలో వైద్యశాల నందు చికిత్స పొందుతూ ఆదివారం మృ తి చెందడం జరిగింది. కావలి డాక్యుమెంట్ రైటర్స్ అండ్ స్టాంప్ వెం డర్స్ అసో సియేషన్ ఆధ్వర్యంలో సభ్యులు నాగరాజు మృతికి నివాళులర్పించి ప్రగా ఢసంతా పాన్ని తెలియజేశారు.ఆయన పవిత్రఆత్మకుశాంతి చేకూరాలని ఆభగవంతుని కోరడం జరిగింది.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేయడం జరిగింది.

## చలంచర్ల నాగరాజు నేత్రదానం



**కావలి, అక్టోబర్ 26, ప్రభాతవార్త:** కావలి పట్టణం వైకుంఠపురంకు చెందిన చలం చర్ల వెంకట రమణ నాగరాజ్ కుమార్ (60) ఆదివారం ఉదయం నెల్లూరు అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది.వీరి నేత్రాలను ఆయన సోద రులు చల్లంచర్ల ఫణీంద్రకుమార్, సమీప బంధువు చలంచర్ల వెంకటకళ్యాణ్ చక్రవర్తిల ప్రేరణతో కావలి రెడ్ క్రాస్ సహకారంతో ఆయన కుమారుడు చలంచర్ల కార్తీక్ అంగీ కారంతో నాగరాజ్ కుమార్ నేత్రాలను నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి దానం చేయడం జరిగింది.నాగరాజు కార్నియాలను, ప్రభుత్వ ఆసుపత్రి కార్నియా రికవరీ స్పెషలిస్ట్ సునీల్ సేకరించడం జరిగింది.అనంతరం నేత్రదానం సర్టిఫికేట్ ని కూడా అందజేయడం జరిగింది.ఈ సంద ర్భంగా కావలి రెడ్ క్రాస్ నేత్రదాన విభాగ కన్వీనర్ ఇలింద్ర శ్రీవాణి మాట్లాడారు దివంగత నాగరాజ్ కుమార్ కుటుంబ సభ్యులు విషాదంలో కూడా సామాజిక బాధ్యతతో నేత్రదానానికి ముందుకు రావడం అభినంద నీయం అని పేర్కొన్నారు.ఇది కావలి రెడ్ క్రాస్ ద్వారా జరిగిన 151వ నేత్రదానమని ఆమె తెలిపారు.

## మన్‌కీ భారత్‌పై విద్యార్థులు అవగాహన చేసుకోవాలి



**కోవూరు, అక్టోబరు 26 ప్రభాతవార్త :** కోవూరులోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహ సముదా యంలో ఆదివారం ప్రధానమంత్రి మన్ కీ బాత్‌కు సంబంధించి టీవీలో ప్రసారమైన కార్యక్రమంపై మండల బీజేపీ అధ్యక్షుడు పోలిశెట్టి సుబ్బారావు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ బీజేపీ జిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి సూచనల మేరకు విద్యార్థులకు మన్ కీ బాత్‌పై అవగాహన కల్పించారు. త్వరలో ఈ కార్యక్రమం పాఠ్యాంశంలో కూడా రాబోతుందన్నారు.జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి గాదిరాజు చక్రవర్తి, ప్రధాన కార్యదర్శి పొన్నగంటి వంశీకృష్ణ, సోషల్ మీడియా కన్వీనర్ శశికిరణ్, తదితరులు ఉన్నారు.

## మానవతామూర్తి, విద్యదాత డి.ఆర్



**కావలి, అక్టోబర్ 26, ప్రభాతవార్త:** మానవతా మూర్తి, విద్య దాత విశ్వదయ విద్యాసంస్థల వ్యవస్థాపకులు స్వర్గీయ దొడ్ల రామచంద్రారెడ్డి (డి.ఆర్)అని కావలి రూరల్ మండలం, సర్వా యపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ప్రతిమ తెలియజేశారు.డి.ఆర్ విశ్వోదయ సేవా సమితి ఆధ్వర్యంలో కావలి వెంగళ రావునగర్ లోని కార్యాలయంలో సేవా సమితి డైరెక్టర్ కూనం తాతిరెడ్డి అధ్యక్షతన ఆదివారం జరిగిన కార్యక్రమంలో డి.ఆర్‌పేరు మీద 60మంది నిరుపేద వృద్ధులకు 60 వేలు రూపాయలవిలువ చేసే ఒక్కొక్క రికి 10కేజీలు బియ్యం, వంటింటి సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ముఖ్య అతి థిగా పాల్గొన్న డాక్టర్ ప్రతిమ మాట్లాడారు డి.ఆర్ సమాజానికి చేసిన సేవలు అమూల్యమని, ఆయన మా ర్గంలో కళాశాలలు,పలు సేవా కార్యక్రమాలు నిర్వ హిస్తున్న ఆయన తనయులు దొడ్ల వినయకుమార్‌రెడ్డి, దొడ్లవిద్యాధర కుమార్‌రెడ్డి లకుఅభినందనలు తెలియజేశారు.డెంగ్యూ,మలేరియా, స్వైన్‌ఫ్లూ,టైఫాయిడ్ తదితర విషజ్వరాలపై వృద్ధు లకు అవగాహన కల్పించడంజరిగింది.సేవాసమితి సభ్యులునల్లూరు రామ కృష్ణ,సతీష్‌సింగ్ పాల్గొన్నారు.

## ఆర్‌బీకేల ద్వారా యూరియా పంపిణీ



**వింజమూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త** వింజమూరు మండలంలోని రైతులకు యూ రియా పంపిణీ ఇక నుంచి ఆర్‌బీకేల ద్వారా అందించడం జరుగుతుందని సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ తెలిపారు. ఒక్కో రైతు భరోసా కేంద్రానికి 18 టన్నులు అందజేస్తారని తెలిపారు. ఆర్‌బీకే సిబ్బంది రైతులకు సంబంధించిన కార్డుల ను తయారు చేసి అవసరమైన రైతులకు కార్డు ద్వారా యూరియాను పంపిణీ చేస్తారని తెలిపారు. ఒక రైతుకు ఎకరాకు ఒక బస్తా వంతున పంపిణీ జరుగుతుందన్నారు. కేవలం వరి పంటకు మాత్రమే కాకుండా మెట్ట పంటలకు కూడా ఎకరాకు ఒక బస్తా వంతున యూరియా అందిస్తారన్నారు. వరి పంట రైతులకు మూడు రకాలుగా మూ డు బస్తాలు అందిస్తారని ఆయన తెలిపారు.కావున అవసరమైన రైతులు తమ పేర్లను నమోదు చేయిం చుకుని కార్డులు పొందాల న్నారు. కార్డు ఉన్న రైతుకు మాత్రమే పంపిణీ చేస్తారని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియో గపరుచుకోవాలని కోరారు. అంతే కాకుండా ఆయా ఆర్బీకే పరిధిలోని ఆయా ప్రాం తాల ఐతులకు ఆర్‌బీకేలోనే యూరియాను పొందవచ్చు అని తెలిపారు.

## నెలల తరబడి నిల్వ ఉన్న నీరు



### - ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు

**ఉదయగిరి, అక్టోబర్ 26, ప్రభాతవార్త** ఉదయగిరి మండల పరిధిలోని కొండాయపాలెం పంచాయతీ మాసాయిపేట గ్రా మంలో ప్రధాన దారిగా ఉన్న సిమెంట్ రోడ్డుపై నెలల తరబడి నీరునిల్వ ఉండడంతో ప్రజలు నడిచేందుకు తీవ్ర ఇబ్బంది పడు తున్నారు. అంతే కాకుండా దోమలు ప్రబలి రోగాలకు కారణం అవుతున్నాయని గ్రామస్తులు అంటున్నారు. అదే దారి వెంట మా సాపేట గ్రామ ప్రజలతో పాటు రెండు గ్రామాలకు చెందిన ప్రజ లు కూడా నడవలసి ఉండడంతో పూర్తి స్థాయిలో అసౌకర్యానికి లోనవుతున్నామని అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా ఫలితం లేకపోయిందని ప్రజలు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఉన్నత అధికారులైన స్పందించి తమకు ఈ మురుగు నీటి నుంచి విముక్తి కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఓం శ్రీ స్వామియే శరణం అయ్యప్ప

### - అయ్యప్ప స్వాములకు చేజర్ల రూ.25వేలు విరాళం



**ఉదయగిరి, అక్టోబర్ 26, ప్రభాతవార్త** ఉదయ గిరి అయ్యప్ప సేవా సమాజం నిర్వహించబోయే అయ్యప్ప స్వామి అన్నదాన కార్యక్రమానికి వైఎ స్సార్‌సీపీ రాష్ట్ర ప్రచార కమిటీ ఉపాధ్యక్షులు చేజర్ల సుబ్బారెడ్డి 25 వేల రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి సేవా సమాజ గురు స్వాములు చేజర్ల సుబ్బా రెడ్డి కుటుంబ సభ్యులు సుఖశాంతులతో ఉండా లని అయ్యప్పస్వామి దీవెనలు మెండుగా ఉండా లని ఆశీర్వాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, మట్ల హరిద్ బాలాజీ శ్రీనివాసులు, హెచ్‌ఎంటీవీ ప్రసాద్, విజయ్, వెంకటాద్రి తదితర స్వాములు పాల్గొన్నారు.

## ఉదయగిరి మిక్కిలినేని గౌతమి జయంతి సందర్భంగా కాకర్ల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అన్నదానం



**ఉదయగిరి, అక్టోబర్ 26, ప్రభాతవార్త** మండల కేంద్రమైన ఉదయగిరిలో ఆదివారం ఉదయగిరి, కలిగిరి పట్టణాల్లో ఉచిత భోజన శిబిరాలు ప్రజ లతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే కాకర్ల సురే ష్. ఉదయగిరి పట్టణంలోని పాత బస్టాండ్ సెం టర్ వద్ద, కలిగిరి పట్టణంలోని ఎంఆర్ఓ కార్యా లయం సమీపంలో కాకర్ల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించా రు.కార్యక్రమం యూఎస్ఏ అట్లాంటా వాస్తవ్యు లు మిక్కిలినేని గౌతమి జయంతిని పురస్కరించుకుని ఆమె జ్ఞాపకార్థంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడింది. సామాజిక సేవా స్ఫూర్తితో నిరుపేదలు, అవసరమైన వారికి ఉచిత భోజనం అందించడం లక్ష్యంగా కార్యక్రమం నిర్వహించబడింది. పెద్ద సంఖ్యలో ప్రజలు, స్థానికులు, మహిళలు, పిల్లలు పాల్గొని భోజనం స్వీక రించారు. ఈ మహోత్సవానికి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ముఖ్య అతిథిగా హాజరై స్వయంగా భోజనం వడ్డించి ప్రజలతో కలిసి భోజనం చేశారు. ఆయన మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవతా విలువలను పెంపొందిస్తాయి. మిక్కిలినేని గౌతమి జ్ఞాపకార్థం ఇలాంటి సేవలు నిర్వ హించడం ఎంతో ప్రశంసనీయమైన విషయం అని తెలిపారు. కాకర్ల చారిటబుల్ ట్రస్టు నిరంతరం ప్రజలకు సేవ చేస్తూ విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో అనేక కార్యక్రమాలు చేపడుతున్నందుకు గర్వంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## నలదలపూరులో పారిశుధ్యచర్యలు



**వలేటివారిపాలెం అక్టోబరు 26 ప్రభాతవార్త** మం డలంలోని నలదలపూరులో పారిశుధ్యచర్యలు చేప ట్టారు.వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగాఉం డా లని కార్యధర్శి ఉట్లపల్లి వెంకటేశ్వర్లు ప్రజకు సూ చించారు. వ్యర్థపదార్థాలను సుదూరంగా ఉంచాల న్నారు.ప్రధాన వీధులోని మురుగుకాలవల్లో పూడి కతీత పనులు చేపట్టారు.పరిసరాలలో పరిశుభ్రత ను పాటించాలని, తద్వారా ఆరోగ్యాని పరిరక్షించు కోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పీఎస్ యూ వెంకటేశ్వర్లు, సిబ్బంది వీఆర్ఏ వెంకటేశ్వర్లుతోపాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీలను ప్రైవేటుకు అప్పగించడం తగదు

### - వైసీపీ రాష్ట్ర ఐటీ వింగ్ జాయింట్ సెక్రటరీ మురళి



**వరికుంటపాడు, అక్టోబర్ 26, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ కళాశాలలను ప్రైవే టీకరణకు వ్యతిరేకంగా వైసీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సూచన మేరకు వైసీపీ రాష్ట్ర ఐటీ వింగ్ ఆధ్వర్యంలో హైద రాబాద్‌లోని రమ్యా గ్రౌండ్స్‌లో కోటి సం తకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించా రు. మెడికల్ కాలేజీల కోసం కోటి సంతకాల కార్యక్రమంలో వరికుంటపాడు మండలం విరువూరు గ్రామానికి చెందిన వైసీపీ రాష్ట్ర ఐటీ వింగ్ జాయింట్ సెక్రటరీ ముడియాల మురళీకృష్ణారెడ్డి పా ల్గొన్నారు. మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో 17 మెడికల్‌కాలేజీలను నూత నంగా తీసుకొనివచ్చి నిర్మాణాలు చేపడితే నేడు కూటమి ప్రభుత్వం మెడికల్ విద్యార్థుల పాలిట శాపంగా మారి, కొన్నింటిని ప్రైవేటు సంస్థలకు అమ్మేందుకు పూనుకోవడం సిగ్గు చేటు అన్నారు. పేద, మధ్య తరగతి విద్యార్థులను వైద్య విద్యకు దూరం చేసేందుకు ఈ కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు చేయడం దారుణం అని అన్నారు. ప్రైవేటీకరణ అడ్డుకునేందుకు ఆంధ్ర ప్రజలందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఏపీకి చెందిన ఐటీ ఉద్యోగులు, ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్యాల విజయభాస్కర్‌రెడ్డి, ఐటీ వింగ్ ప్రెసిడెంట్ కోసంరెడ్డి సునీల్‌రెడ్డి, విరువూరు యువజన నాయకుడు గోను నితీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ప్రజా ఉద్యమం ద్వారా ఎదుర్కొంటాం



కావలి, అక్టోబర్26, ప్రభాతవార్త: మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ప్రజా ఉద్యమం ద్వారా ఎదుర్కొం టామని కావలి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలియజేశారు.మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కావలి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు కావలి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఆదివారం కోటి సంతకాల కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా కావలి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కనుమర్లపూడి వెంకటనారాయణ,జిల్లా కార్యదర్శి గంధం ప్రసన్నాంజనేయులు,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పందిటి కామరాజు,బోగోలు మండల అధ్యక్షులు మద్దిబోయిన రఘులు మాట్లాడారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల ప్రక్రియ ప్రారంభమైందని ఈ ప్రక్రియ వచ్చే నెల నాలుగవ తేదీ లోపు కోటి సంతకాలను సేకరించి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా రాష్ట్ర గవర్నర్ కు అందజేసేందుకు అందరూ కృషి చేయాలని తెలియజేశారు.ఈ ప్రైవేటీకరణ జరిగితే పేద విద్యార్థులకు వైద్య విద్య అందనంత దూరమవుతుందని తెలియజేశారు. ఫీజులు భరించలేనంతగా పెరుగుతాయని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్యం అందుబాటులో లేకుండా పోతుందని తెలియజేశారు. పేదలకు మధ్యతరగతి ప్రజలకు ఉచిత సూపర్ స్పెషాలిటీ సేవలు దూరమవుతుందన్నారు. ప్రజారోగ్య వ్యవస్థ క్షీణిస్తుందని తెలియజేశారు. లక్ష కోట్ల విలువచేసే ప్రజల ఆస్తులు ప్రైవేటు పరం అవుతాయని తెలియజేశారు. ప్రైవేటు వైద్యశాలలు ప్రజలను దోచుకునే అవకాశం ఏర్పాటుకుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని సంతకాలను చేసి సంతకాలను చేయించడం జరిగింది.



## ఆధార్ సేవాకేంద్రాలను సద్వినియోగం చేసుకోండి : ఎంపీడీవో



**వలేటివారిపాలెం అక్టోబరు 26 ప్రభాతవార్త** ఆధార్ కార్డులలో నెలకొన్న తప్పొప్పుల సవరణల నిమిత్తం ప్రత్యేక ఆధార్ సేవ కేంద్రాలను ఏర్పాటుచేశారు. వలేటివారిపాలెం, పోకూరు హై స్కూళ్లలో ఈ కేంద్రాలు 30వరకు ఎంపీడీవోశంకరరావు పర్య వేక్షణలో నిర్వహిస్తున్నారు.సద్వినియోగం చేసుకోవాల్సిం దిగా ఆయన ప్రజలకు విజ్ఞప్తిచేస్తున్నారు. ప్రధానంగా విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల ఆధార్ కార్డులనుఅప్డేట్ చేయించుకో వలచినదిగా ఆయన సూచిస్తున్నారు. ఆధార్ కార్డు విద్యావ్య వస్థలో నూతనంగా ఏర్పాటు చేసిన అపార్ కార్డుకు తప్పని సరి అయింది.అపార్ కార్డు మంజూరుకు పాఠ శాల రికార్డుల్లో నమోదైన వివరాలుతో ఆధార్ కార్డులో నమోదైన వివరాలు సమానంగా ఉండాలి. అయితే చాలా మంది ఆధార్‌కార్డుల్లోని వివరాలకి పాఠశాలల రికార్డులకు పొంతనలేదు. దీంతో విద్యార్దులు తల్లిదం డ్రులు యాతన పడుతున్నారు. ఈ నేప ధ్యంలో ఈ కేంద్రాలు ఏర్పాటు చాలా ఉపయోగకరంగా ఉంటుందని వలేటివారిపాలెం పాఠశాల హెడ్మాష్టర్ కమలకుమార్ తెలిపారు.అయితే ఈ కేంద్రాల నిర్వహణకు పాఠ శాలల్లో పూర్తిస్థాయిలో వసతులు లేవు. ఇంటర్నెట్ సౌకర్యంతోపాటు కార్డుదారులకు స్టేషనరీ, గదులు తదితర వసతులు మెరుగుపరచాల్సిందిగా పలువురు కోరుతున్నారు.

## ప్రమాదకరంగా ఆర్ అండ్ బి రోడ్డు



**బిట్రగుంట అక్టోబర్ 26 ప్రభాతవార్త:** బోగోలు మండలం రెండు మేజర్ పం చాయతీల మధ్య బోగోలు ఇబ్రహీంపేట ఆర్ అండ్ బి రోడ్డు అధ్వానంగా ప్రమా దకరంగా తయారు అయింది.గుంటలకి తక్కువదూరంలో రైల్వేగేటు ఉన్నది గే టు తీసినప్పుడు వెహికల్స్ స్పీడ్ గా వస్తున్నారు. ఆర్ అండ్‌బి రోడ్డు గుం ట ల దగ్గర పడిపోతున్నారు ప్రమాదాలు జరు గుతున్నాయి. కావున సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని అల్ ఇండియా హ్యూమన్ రైట్స్ జిల్లా కార్యదర్శి బత్తుల. రవిచంద్ర విజ్ఞప్తి చేశారు.

## మారితే మారండి.. లేకపోతే మీ బతుకు ఇంతే



**కోవూరు, అక్టోబరు 26 ప్రభాతవార్త :** కోవూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో రౌడీ లుగా, కేడీలుగా అనుమానితులుగా రికా ర్డులకెక్కిన వారు ఇకనైనా తమ తీరు మార్చుకోవాలని లేకపోతే మీ బతుకు ఇంతే అని కోవూరు సీఐ వి. సుధాక ర్‌రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు. స్థానిక పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో ఆదివారం జిల్లా అధికారుల ఆదేశాల మేరకు రౌడీ మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికైనా మీరు మారాలని, మా రకపోతే ఆఖరువరకు మీ బతుకులు ఇంతే అని వారిని హెచ్చరించారు. సమాజంలో కలిసిపోవాలనే ఆశతో ముందుకు సాగితేనే మిమ్మల్ని జిల్లా అధికారుల సూచనల మేరకు ఈ మేళా నుంచి తప్పించడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఖాదర్‌బాషా, ట్రైనీ ఎస్సై అనూష ఉన్నారు.

## సాంప్రదాయబద్దంగా నాగ పంచమి పూజలు

### - భారీస్థాయిలో అన్నదానం





**కోవూరు, అక్టోబరు 26 ప్రభా త వార్త:** కోవూరులోని చిన్న పడుగు పాడు ప్రాంతంలోవెలసి ఉన్న శ్రీ నాగేంద్రస్వామిపుట్ట వద్ద ఆదివా రం నాగపంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ నిర్మాణ కర్తలు గుండుబోయిన మస్తానయ్య దంపతులు, కుటుంబ సభ్యుల ఆ ధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ సందర్భాన్ని పుర స్కరించుకుని పుట్ట వద్ద పూలంగి సేవ కార్యక్రమాన్ని కన్నులపండు వగా నిర్వహించారు. అనంతరం భారీ స్థాయిలో అన్నదాన కార్యక్ర మం నిర్వహించారు. ఈ సంద ర్భంగా మస్తానయ్య మాట్లాడుతూ గత13 సంవత్సరాలుగా ఈ పుట్ట ను బాగు చేయడమే కాకుండా అన్నదాన కార్యక్రమాన్ని నిరాటంకంగా తమ కుమారుడు ప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తూనే ఉన్నా మన్నారు. ఆ స్వామివారి చల్లని చూపు ప్రజలందరిపై ఉండాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. బత్తల వినోద్ యాదవ్, గాదిరాజు సుధాకర్‌రావు, హరిరెడ్డి, రమేష్ యాదవ్, డీలర్స్ అసోసియేషన్ నాయకుడు కృష్ణారెడ్డి, తదితరులు ఉన్నారు.

## రెడ్‌క్రాస్ సేవలు నిరుపమాణం



**కోవూరు, అక్టోబరు 26 ప్రభాతవార్త :** కోవూరులోని పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో ఆదివారం రెడ్‌క్రాస్ సహకా రంతో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం పూర్తిస్థాయిలో విజయవంతం అయింది. ఈ సందర్భంగా రెడ్‌క్రా స్‌కు సంబంధించిన ఉద్యోగులు భాస్కర్‌రావు, ఎం. చాణక్య, డి.శ్రీనివాసరావు, ఎం.నిర్మల, జె.సం తోష్, జి.మల్లికార్జునరావులు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఓపికగా ఉండి వచ్చిన ప్రతి ఒక్కరి బ్లడ్ గ్రూపింగ్ చేసి వారందరినీ రక్తదానం చేసేలా చొరవ తీసుకోవడం పట్ల వారిని కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి అభినందించారు. మొత్తం 135 యూనిట్లు రక్తాన్ని రెడ్‌క్రాస్‌కు అందించడం పట్ల బ్లడ్ బ్యాంక్ ఇన్‌చార్జి బయ్యా ప్రసాద్ సీఐలను, ఎస్సైలను, పోలీసులను, యువతను, నాయకులను ప్రత్యేకంగా అభినందించారు.

## ఎన్‌ఎంఎంఎస్ ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు



**నెల్లూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త -వైద్యం** జనవిజ్ఞాన వేదిక ఆధ్వ ర్యంలో జిల్లా అధ్యక్షులు ఎంవీ చల పతి అధ్యక్షతన నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్(ఎన్ఎంఎంఎస్) పరీక్షకు సంబంధించిన మెంటల్ ఎబిలిటీ బెస్ట్(ఎంఏటీ) సిలబస్ పైన నెల్లూరు యుటీఎఫ్ కార్యాలయంలో అన్నమయ్య సర్కిల్ దగ్గర నెల్లూరు నందు ఆదివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు ఉచిత అవగాహన సదస్సు యూటీఎఫ్ సహకారంతో నిర్వహించడం జరిగింది. జిల్లాలోని వివిధ మండలాల నుండి పాల్గొన్న సుమారు వంద మంది ఉపాధ్యాయులకు శిక్షణ కల్పించడం జరిగింది. వారు తిరిగి వారి పాఠశాలల్లో విద్యార్థులకు బోధించుటకు ఉపయోగపడుతుంది. పూర్వ ఎంఎల్‌సీ, ప్రస్తుత జేవీవీ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణరావు సివిల్స్ ట్రైనింగ్(కోచింగ్)టీమ్ సీనియర్ సభ్యులు, శ్రీహరిణి ఐఎస్ఏ అకాడమీ, నరసరావుపేట, శ్రీధర్స్ అకాడమీ తెనాలికి చెందిన నిష్ణాతులైన అధ్యాపకులు ఏ.శ్రీధర్, మెంటల్ ఎబిలిటీ బెస్టలో భాగంగా ఉన్న ఆర్థిమాటిక్, రీజనింగ్ పైన టీచర్లకు అవగాహన కల్పించారు. వారికి అనంతరం సంబంధించిన మెటీరియల్స్ అందించడం జరి గింది. సదస్సులో జేవీవీ జిల్లా నాయ కులు ఏ.విజ య్ కుమార్, పి.బుజ్జయ్య, డాక్టర్ శ్రీను నాయక్, కృష్ణారెడ్డి, ఉదయ భాస్కర్, యుటీఎఫ్ జిల్లా కార్య దర్శి చలపతి శర్మ, జిలానీ, కృష్ణ, విద్యాచరణ, మోహన్‌రెడ్డి, వివిధ విద్యాసంస్థలకు చెందిన ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## నరకం చూపిస్తున్న నందవరం రోడ్డు - పాలకులు మారిన మారని తీరు



ఉదయగిరి, అక్టోబర్ 26, ప్రభాతవార్త నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరి నుంచి నెల్లూరు వెళ్లే ఉదయగిరి నందనవనం రోడ్డు నరకం చూపిస్తోంది. పాలకులు ఎంత మంది మారినారోడ్డు తీరు మారక పోవడంతో అత్యవసర పరిస్థితుల్లో ఈ రోడ్డులో సరైన సమయానికి గమ్యం చేరలేక ఎన్నో ప్రాణాలు పోయిన సందర్భాలు కూడా లేకపోలేదు. ఈ ప్రాంత పాలకులు ఉప రాష్ట్రపతులు ఎంపీలు, ఎమ్మెల్యేలు మంత్రులు కూడా అయ్యారు. కానీ ప్రజలకు అవసరమైన 30 కిలో మీటర్ల జిల్లా కేంద్రానికి కలిపి రహదారిని మాత్రం గాలికి వదిలేశారు. ఈ రోడ్డు పట్ల ఎందుకు అంత నిర్లక్ష్యం చూపిస్తున్నారో ఎవరికి అంతు చిక్కని ప్రశ్నగా మారిపోయింది. ఉదయగిరి నుంచి 30 కిలోమీటర్ల దూరంలో నెల్లూరు మొంబై జాతీయ రహదారిలో కలిపి రోడ్డు అతుకులు గతుకుల మయంగా మారిపోయింది. కేవలం 30 కిలోమీటర్ల కి గంట 20 నిమిషాలు ప్రయాణ సమయం పడుతూ ఉండడంతో అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్‌లు సైతం సరైన సమయానికి గమ్యం చేరలేకపోతున్నాయి. స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఎట్టి పరిస్థితుల్లో రోడ్డు బాగు చేయిస్తానని హామీ ఇచ్చి ఆ తరహాలో ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఆయన ప్రయత్నాలు ఫలించాలని రహదారి రూపుమారి ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి రావాలని నియోజకవర్గ ప్రజలు ఆశిస్తున్నారు.

## రక్తదానం చేయడం అనేది మరొకరికి ప్రాణదానంతో సమానం



కోవూరు, అక్టోబరు 26 ప్రభాతవార్త : కోవూరు పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో ఆదివారం పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా రెడ్‌క్రాస్ సహకారంతో కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించిన సీఐలు, ఎస్సై సమిష్టి సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం పూర్తిస్థాయిలో విజయవంతం అయిం దని రూరల్ డీఎస్పీ జి. శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు మండలాలకు సంబంధించిన యువత, పోలీసులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 135 యూనిట్లు రక్తదానం చేయడం ఇతరులకు స్ఫూర్తిదాయకమన్నారు. యువత చెడువాసాలపైకి పోకుండా సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. కోవూరు పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన ఈ శిబిరం విజయవంతం కావడం పట్ల నియోజకవర్గ పరిధిలోని సీఐలను, ఎస్సైలను,నేతలను, యువతను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐలు సుధాకర్‌రెడ్డి, సురేంద్రబాబు, శ్రీనివాసులురెడ్డి, ఐదు మండలాలకు సంబంధించిన పోలీసులు ఉన్నారు.

## కష్టాల్లో ఉన్న పేదల పక్షాన నిలబడే పార్టీ జనసేన



సంగం అక్టోబర్ 26 ప్రభాతవార్త డిప్యూటీ సిఎం కొణిదల పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టిట్కో ఛైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్ సూచనల మేరకు జనసేన పార్టీ ఆత్మకూరు నియోజకవర్గ సీనియర్ నాయకులు చదలవాడ హరీష్‌కుమార్ సలహా మేరకు సంగం మండలం జనసేన పార్టీ సీనియర్ నాయకులు మరియు ఆత్మకూరు నియోజకవర్గం చిరంజీవి యూత్ అధ్యక్షులు దాడి భాను కిరణ్ ఆధ్వర్యంలో జనసేనపార్టీ అన్నారెడ్డిపాళెం సీనియర్‌నాయకులు దేగల నిరంజన్ సహకారంతో జనసేన పార్టీ సంగం మండల సీనియర్ నాయకులు,ఆత్మకూరు నియోజకవర్గం చిరంజీవి యువత అధ్యక్షులు దాడి భాను కిరణ్ అన్నారెడ్డిపాళెం జనసేనపార్టీ సీనియర్ నాయకులు దేగల నిరంజన్ అన్నారెడ్డిపాళెం కామేపల్లి వెంకమ్మ, వేటగిరి సుబ్బమ్మ రెండు కుటుంబాలకు జనసేన పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గం సంగం మండలంలోని అన్నారెడ్డిపాళెం కామేపల్లి వెంకమ్మ,వేటగిరి సుబ్బమ్మ అనే రెండు నిరుపేద కుటుంబాలకి నెలకు సరిపడా నిత్యవసర సరుకులు జనసేన పార్టీ తరపున అన్నారెడ్డిపాలెం తెలుగుదేశం పార్టీ నాయకులు మెట్టు విజయకృష్ణారెడ్డి తో కలిసి అందించడం జరిగింది. రానున్న రోజుల్లో పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో మరెన్నో కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈకార్యక్రమంలో జనసేన పార్టీ అన్నారెడ్డి పాళెం నాయకులు సబ్బు భాను, పూసల శ్రీను,బేతు రవి, నక్కా రంగయ్య, నక్కా మురళీ, భీమతాటి చరణ్, మనోజ్,అనుపోచి మల్లి, నక్కా నివాస్, కేశవ్, ఎర్రంశెట్టి సాయి, నాగిశెట్టి వినోద్, కోడూరు వేణు, ఊతపవన్, నిఖిల్, చింతల నాని,జెండాదిబ్బ జనసేన పార్టీ నాయకులు షేక్ రహమత్‌బాషా, షేక్ ఖాజా రసూల్, షేక్,నవాజ్, దువ్వూరు జనసేన పార్టీ నాయకులు దిలీప్, జనసేన పార్టీ సంఘం మండలం నాయకులు అత్తిపాటి మోహన్,కృష్ణా, నెల్లూరు వెంకటేశ్వర్లు, భీమతాటి కేశవులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి కమిటీ పదవీ ప్రమాణ స్వీకరంలో జక్కెల రాజేష్

రాపూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త : భారతదేశంలోని ప్రముఖ శైవక్షేత్రాలలో ఒకటైన శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం కమి టీ పదవీ స్వీకరణ ప్రమాణోత్స వంలో రాపూరు మండల జనసేన నాయకుడు జక్కెల్ల రాజేష్ పాల్గొన్నారు. శనివారం జరిగిన ఈ ప్రమణ స్వీకారంలో రాష్ట పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్, ఆంధ్రప్రదేశ్ హస్తకళల అబి వృద్ధి కమిటీ ఛైర్మన్ పసుపులేటి హరిప్ర సాద్‌లు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం ఆలయ ఛైర్మన్‌గా కోట్టే సాయి పదవీ ప్రమాణ స్వీకారం చేయగా జక్కెల రాజేష్ ఆయనకు శాలువా కప్పి అభినందించారు. అనంతరం పౌరస రఫ రాల శాఖా మంత్రి నాదేండ్ల మనోహర్‌ను కలసి శాలువా కప్పి అభినందించి, రాపూరు మండలానికి సంబం దించిన పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెల్లారు.తమ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెం చలకోనకు దర్శనానికి రావాలని రాజేష్ నాదేండ్ల మనోహర్‌ను కోరగా ఆయన త్వరలో కోనకు రావడం జరుగుతుందని చెప్పారని రాజేష్ తెలిపారు. ఈ ప్రమాణోత్స వంలో పలువురు రాష్ట్ర స్థాయి జనసేన నాయ కులు,తిరుపతి జిల్లా జనసేన నాయకులు,వెంకటగిరి నియోజకవర్గం జనసేన నాయకుడు తోట క్రిష్ణయ్య తదితరులున్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా ఉంటే చర్యలు తప్పవు



కోవూరు, అక్టోబరు 26 ప్రభాతవార్త : కోవూరు మండలం జాతీయ రహదారిపై నెల్లూరు గ్రాండ్ సమీపంలో ఆదివారం తెల్లవారుజామున మోటార్ వెహికల్ తనిఖీ అధికారి మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో హైదరాబాద్ నుంచి నెల్లూరుకు వస్తున్న ప్రైవేట్ బస్సులను ఆపి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీటీసీ చందర్ ఆదేశాల మేరకు రెండు బృందా లుగా ఏర్పడి ఈ తనిఖీలను నిర్వహించడం జరిగింద న్నారు. ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని బస్సుల ను, ఎమర్జెన్సీ డోర్లకు లాక్‌లు వేసి ఉండడం, పరిమితి మించి ప్రయాణికులను ఎక్కించినటువంటి మూడు బస్సులను సీజ్ చేసి నెల్లూరు ఆర్టీసీ బస్టాండ్‌కు తరలించడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి బస్సులో బస్సుకు సంబంధించిన పత్రాలు, ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం వంటివి చేస్తే అటువంటి బస్సులను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ తనిఖీల సందర్భంగా ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. సహాయ మోటార్ వెహికల్ అధికారి స్వప్నిల్‌రెడ్డి, రఘువర్ధన్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## రైతు సమస్యపై వెంటనే స్పందించిన సోమిరెడ్డి

### ఎల్లవ కాలువ పూడికతీత పనులు ప్రారంభం



తోటపల్లి గూడూరు, అక్టోబర్ 26 ప్రభాతవార్త :నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గంలోని నక్కవారిపాలెం రైతుల సమస్యపై శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వెంటనే స్పందించారు.

ఎల్లవ కాలువ వరకవిపూడి కలుజువరకు పూడి పోవడంతో సాగునీరు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతుల విజ్ఞప్తిపై ఆయన డిస్ట్రిబ్యూటరీ ఛైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డితో చర్చించి, పూడికతీత, జంగిల్ క్లియరెన్స్ పనులు ప్రారంభిం చేలా చర్యలు తీసుకున్నారు.దీంతో సుమారు 400 ఎకరాలకు నీటి సౌకర్యం కలగగా, రైతులు ఆనందం వ్యక్తం చేశారు

**రైతులు మాట్లాడుతూ:** మా సమస్య చెప్పగానే స్పందించిన చంద్రమోహన్ రెడ్డి నిజమైన రైతు మిత్రుడు" అని ప్రశంసించారు.నీటి సంఘం డైరెక్టర్ పాముల వెంకటేశ్వర్లు, పర్వత చిన్నయ్య, అంతటి శ్రీనాథ్, వెలసిరి సీనయ్య, తుమ్మల నాగరాజు, ఆనంద్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.రైతులు అనంతరం శాసనసభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, డిస్ట్రిబ్యూటరీ ఛైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్రకు కృతజ్ఞతలు తెలిపారు.

## పాఠశాలల బలోపేతానికి పాటుపడిన వ్యక్తి భానుచందర్

### - కొనియాడిన పలువురు ఉపాధ్యాయులు

దగదర్తి, అక్టోబర్ 26, ప్రభాతవార్త ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి పాటుపడిన వ్యక్తి భానుచందర్ అని పలువురు ఉపాధ్యాయులు కొనియాడారు. ఆదివారం పలువురు ఉపాధ్యాయులు భానుచందర్ గురించి విలేకర్లతో మాట్లాడారు. ఇటీవల శ్రీ మాలెపాటి భానుచందర్ ఆకస్మికంగా శివైక్యం చెందారని తెలిసిందని, మేము మా పాఠశాలలో ఉన్నటువంటి ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరూ కూడా చాలా దిగ్భ్రాంతికి లోనయ్యాము. ఎందుకంటే ఆ భానుచందర్‌కి విద్య పట్ల చాలా గౌరవం, ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలి, వారికి అన్ని సదుపాయాలు కల్పించాలి అనేటువంటి ఆలోచనలు కలిగిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనలను, ఆయన బాబాయి మాలేపాటి సుబ్బారాయుడు ఆశయాలను నెరవేర్చాలని పరితపించే వ్యక్తి భానుచందర్ అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మంచినీటి కొరత లేకుండా, ప్రాధమిక అవసరాలు, విద్యార్థులకు నోటు పుస్తకాలు సరఫరా చేసి మా పాఠశాలలకు ఎంతో సేవ చేశారని అన్నారు. సింహం కడుపున సింహమే పుడుతుంది అనే సామెత ఈ కుటుంబంలోనే ఉందని, ఎందుకంటే భానుచందర్ తండ్రి రవీంద్రనాయుడు కూడా చాలా సేవా తత్పరత కలిగినటువంటి మహనీయుడు, ఆయన అడుగుజాడల్లోనే భానుచందర్ కూడా నడుస్తున్నాడని అన్నారు. కానీ విధి వారి కుటుంబానికి తీవ్రమైన మనస్థాపాన్ని కలిగించింది. ఇదే సమయంలో వారి చిన్నాన్న సుబ్బానాయుడు కూడా శివైక్యం చెందడం వారి కుటుంబాన్ని ఎంతో మానసికంగా బాధపడేలా చేసిందన్నారు. అంత ఉన్నతమైన ఆలోచన కలిగిన భానుచందర్ ఈ రోజు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమైన విషయం అని, ఆయన ఎక్కడున్నా ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని అలాగే, వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలని మా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరూ కూడా మనస్ఫూర్తిగా కోకుంటున్నామన్నారు. అశ్రనయనాలతో మీకు స్వర్గలోక ప్రాప్తి కలగాలని మనసారా కోరుకుంటున్నామన్నారు.

## శ్రీకాళహస్తి ఆలయ చైర్మన్‌ను సత్కరించిన జిల్లా జనసేన నేతలు



నెల్లూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త-విద్య : తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి ఆలయ పాలకమండలి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన కొట్టే సాయి ని ఆదివారం జనసేనపార్టీ కోర్ కమిటి సభ్యులు నూనెమల్లిఖార్జున యాదవ్, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, నాయకులు రా జేష్, ప్రశాంత్, కార్యాలయ ఇన్‌చార్జ్ జమీర్‌లు మర్యాదపూర్వకంగా కలసుకున్నా రు.ఈ సంద ర్భంగా జనసేన నేతలు కొట్టేని శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందించి సత్కరించారు. ఈ సందర్భంగా నూనెమల్లిఖార్జున యాదవ్ మాట్లాడుతు తమ అధినేత పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో నేడు కొట్టే సాయి ఎంతో ప్రాచుర్యం పొందిన శ్రీ కాళహస్తి ఆలయానికి ఛైర్మన్ గా నేడు పదవీ బాధ్యతలు స్వీకరించటం సంతోషంగా ఉందన్నారు. ఆలయ అభివృద్ధికి సాయి ఎంతో కష్టపడతాము అనడంలో సందేహం లేదన్నారు. రానున్న రోజుల్లో ఆయన మరింతం ఉన్నత పదవులు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామ్, హేమచంద్ర, కృష్ణవేణి, రాధమ్మ, అనిల్ రామారం,తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో ఐలాండ్స్ నిర్వహణను తనిఖీ చేసిన ఇంతియాజ్




నెల్లూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త-విద్య : నెల్లూరు కార్పోరేషన్ పరిధిలోని గాంధీబొమ్మ సెంటర్, నెహ్రూ, ఆనం సుబ్బారెడ్డి, ఇందిరాగాంధీ విగ్రహాల చుట్టూ ఉంటే ఐలాండ్స్ నిర్వహణను ఆదివారం అంతర్జాతీయ మావనహక్కుల పరిరక్షణ కమిషన్‌రాష్ట్ర జనరల్ సెక్రటరీ, మదీనా వాచ్ ఏజెన్సీన్ అధినేత షేక్.ఇంతియాజ్, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆనం రంగమయూలతో కలిసి తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతు తమ సంస్థ ఆధ్వర్యంలో గత కొంత కాలంగా ఈ ఐలాండ్స్‌ను తాము తమ సొంత నిధులతో సుందరీకరిస్తున్నామన్నారు. అలాగే విగ్రహాల ఆలనా, పాలనా వంటివి కూడా చేపడుతున్నామని తెలిపారు. నగరవాసులకు ఆహ్లాదకర వాతావరాన్ని అందించేందుకు ఈ ఐలాండ్స్ ఎంతగానో ఉకపరిస్తాయన్నారు. అనంతరం అత్యవసర పనుల నిర్వహణ వంటి వాటిని చర్చించారు.ఈ కార్యక్రమంలో మదీనా వాచ్ యువసేన, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నగర వైకాపాలో యువత భారీగా చేరిక



నెల్లూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త-విద్య : నగరంలోని స్థానిక 8వ డివిజన్ చెందిన అరవ రాజా ఆయన అనుచరులతో ఆదివారం వైకాపా నెల్లూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పర్వతరరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి సమక్షంలో ఆయన కార్యాలయంలో పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్సీ పర్వతరెడ్డి పార్టీ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా పర్వతరెడ్డి మాట్లాడుతు మాజీ ముఖ్యమంత్రి, తమ పార్టీ అధినేత వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ద్వారా రాష్ట్రం అభివృద్ది చెందుతుందని నమ్మి, తెలుగుదేశం పార్టీని వీడి తమ పార్టీలో యువత చేరటం సంతోషంగా ఉందన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి తగిన ప్రదాన్యత ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలో రోజురోజుకు కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు ప్రజల వ్యతిరేకతను మూటగట్టుకుంటుందన్నారు. ప్రజలు కూటమి ప్రభుత్వంతో విసిగిపోయారన్నారు. అవినీతి, కల్తీమద్యం రాజ్యమేలుతుందని దుయ్యబట్టారు. రానున్న ఎన్నికల్లో వైకాపా అధికారంలోకి వచ్చాక అన్నీ వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు.స్థానికనాయకులు పాల్గొన్నారు.

**నగరంలో కొనసాగుతన్న కోటి సంతకాల సేకరణ :** మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ వైకాపా ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని నాలుగు, ఐదు డివిజన్‌లలో ఆదివారం సాగింది. ఈ కార్యక్రమలో ముఖ్యఅతిధిగా తూర్పురాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొని ఆయా డివిజన్‌లలోని నాయకులతో కలిసి ప్రజల్లోకి వెల్లి ప్రయివేటీ కరణగురించి వివరించి సంతకాలను సేకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మెడికల్ కళాశాలలను అభివృద్ది చేయ్యాల్సిన ప్రభుత్వం వాటిని ప్రయివేటీకరణ చేయటం సిగ్గుచేటన్నారు. దీంతో కార్పోరేట్ దోపిడీకి ప్రజలు గురికాక తప్పదన్నారు. దీనిని తమ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. తాము చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి ప్రజలనుండి విశేష స్పందన లబిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

## అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలి

### - తుఫాను నేపథ్యంలో రెవెన్యూ డివిజన్ల వారీగా కంట్రోల్ రూమ్ నెంబర్లు ఏర్పాటు
### - మత్స్యకారులు వేటకు వెళ్లరాదు : జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



నెల్లూరు కలెక్టరేట్, అక్టోబర్ 26, ప్రభాతవార్త బంగాళాఖాతంలో ఏర్పడుతున్న మోంతా తుఫాను నేప థ్యంలో జిల్లాలోని రెవెన్యూ డివి జన్ల వారీగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టరేట్ కార్యాల యంలో కంట్రోల్ రూంతో పాటు కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయం, నెల్లూరు, కావలి, ఆత్మకూరు ఆర్డీవో కార్యాలయాల్లో 24 గంటలు పని చేసేలా కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని, భారీవర్షాలకు సంబంధించి ఏదైనా సమాచారాన్ని ఆయా రెవెన్యూ డివిజన్ల కంట్రోల్ రూమ్ నెంబర్లకు కాల్ చేసి తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టరు కార్యాలయంతో పాటు అన్ని రెవెన్యూ డివిజన్ల వారీగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్లు జిల్లా కలెక్టరేట్ కంట్రోలు రూం నెంబర్లు: 0861 2331261, 7995576699 కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయం, 7601002776 ఆర్డీవో కార్యాలయం, నెల్లూరు : 9849904061

ఆర్డీవో కార్యాలయం, ఆత్మకూరు : 9100948215, ఆర్డీవో కార్యాలయం, కావలి : 7702267559 ఈ సందర్భంగా అధికారులందరు అప్రమత్తంగా ఉండాలన్నారు. నదులు, వంకలు పరివాహ ప్రాంతాలు, అన్ని లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏదైనా అవాంఛనీయ సంఘటనలు ఎదురైతే పైన తెలిపిన కంట్రోల్ రూమ్ నంబర్లకు వెంటనే ఫోన్ చేయాలని ఆ ప్రకటనలో కలెక్టర్ తెలిపారు.




## కందుకూరులో వృద్దదంపతులు ఆత్మహత్య



వలేటివారిపాలెం అక్టోబర్26, ప్రభాతవార్త; కందుకూరు పట్టణంలోని జనార్దన్‌కాలనీ సమీపంలోనివాసం ఉంటున్న ఓ వృద్ధదంపతులు ఆదివారం పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. పువ్వాడి. పున్నయ్య (82), పువ్వాడి రోశమ్మ (70) ఇరువురు దంపతులు ఒకే రోజు ఆత్మహత్యకు పాల్పడడం బందుమిత్రుల్లో చర్చనీయాంశమైంది.చికిత్స నిమిత్తం ఓ ప్రైవేటు వైద్యశాలకు చేర్చినప్పటికిని పలితం లేదు.దీంతో బందుమిత్రుల్లో విషాదం నెలకొంది. ఉదయం తమ ఇంటిలో అనారోగ్య సమస్యల వలన పురుగు మందు తాగి ఆత్మ హత్యకు పాల్పడినట్లు అందిన పిర్యాదు మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## మండలంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పర్యటన



ఉలవపాడు, అక్టోబర్ 26, ప్రభాతవార్త : మండలం, జివిఆర్ కాలనీ, మన్నేటికోట (ఎస్టీ కాలనీలో)ఉన్న పాత తుఫాను షెల్టర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అందులో సుమారుగా ముందస్తు చర్యల్లో భాగంగా పునరావాస కార్యక్రమాలు ఏర్పాటులో భాగంగా ముందస్తుగా 30 కుటుంబాలకు చెందిన వంద మందిని పునరావాస కేంద్రాల్లో ఉంచారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ పునరావాస కేంద్రంలో ఉన్న వారితో మాట్లాడుతూ వసతులు సరిగ్గా ఉన్నాయా, భోజనము, మంచినీరు అందుతుందా లేదా వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రాథమిక చికిత్స కేంద్రం ఏర్పాటుచేసిన విధానాన్ని అడిగితెలుసుకున్నారు. మూడు షిఫ్టుల్లో సిబ్బంది ఉంటున్నారా తక్షణమే వైద్య సేవలు అందించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశి, మండల రెవెన్యూ అధికారి మన్నేటికోట సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ పునర్నిర్మాణ భూమి పూజ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



నెల్లూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త-విద్య : శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి శిష్య బృందంతో కలిసి శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ ఏర్పాట్లను పరిశీలించిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అక్టోబర్ 29తేదిన బుధవారం గం.11.18 నిమిషాలకు శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి స్వహస్తాలతో శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమాలకు శంకుస్థాపన. భూమి పూజ ఏర్పాట్లు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి స్వహస్తాల మీదుగా. శంకుస్థాపన కోసం. నెల్లూరు మూలాపేటలో సిద్ధమవుతున్న శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానం పునః నిర్మాణ శంకుస్థాపన మహోత్సవ ఏర్పాట్లనుఆదివారం సాయంత్రం ఆనం రామనా రాయణ రెడ్డి సంబంధిత అధికారులు, చిన జీయర్ స్వామివారి శిష్య బృందం, స్థానిక నేతలతో కలిసి పరిశీలించారు. 29 బుధవారం ఉదయం గం.11.18 నిమిషాలకు శుద్ధ అష్టమి ఉత్తరాషాఢ నక్షత్ర యుక్త ధనుర్లగ్నంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహిస్తారన్నారు.

## రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేస్తున్నాం



అనుమసముద్రంపేట,, అక్టోబర్ 26, ప్రభాతవార్త : పునర్నిర్మాణంతో పురాతన ఆలయాలకు పూర్వ వైభవం తీసుకొస్తున్నాంకొండల్లో, అడవుల్లో ఉన్న ఆలయాలను కాపాడుకుంటున్నాం.ప్రతి గుడిలోనూ భగవంతుని ఆరాధన, ధూప దీప నైవేద్యం కోసం రూ.10 వేలు మంజూరు చేస్తున్నాం.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితో పాటు ఆలయాల ఆధ్యాత్మిక శోభకు కృషి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడి రాష్ట్రం లో ఆలయాల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ఆధ్యాత్మికత, ధార్మిక చింతన, సనాతన ధర్మ పరిరక్షణకు చిత్త శుద్ధితో తమ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం.రామనారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం అనుముసముద్రంపేట మండలంలోని కావలి ఎడవల్లి గ్రామంలో శ్రీ కోదండ రామాలయం భూమి పూజ, పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి ఆనం ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన చేశారు.తొలుత 51 లక్షల జల్జీవన్ మిషన్ నిధులతో నిర్మించనున్న వాటర్ ట్యాంకు శంకుస్థాపన చేశారు. 31లక్షలతో సిమెంట్ రోడ్లకు ప్రారంభోత్స వాలు, శంకుస్థాపన చేశారు.అనంతరం భక్తులందరితో కలసి రూ. 1.50 కోట్ల తో శ్రీ కోదండ రామాలయం నిర్మాణానికి శాస్త్రోక్తంగా నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో మంత్రి ఆనం పాల్గొన్నారు.

## తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండండి అధికారులకు మంత్రి ఆనం సూచన



సంగం అక్టోబర్ 26 ప్రభాతవార్త సంగంలో తుఫాన్ జాగ్రత్తలపై దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయ ణ రెడ్డి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. తుఫాన్ హెచ్చరికల నేపద్యంలో అధికారులందరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలందరికి ప్రభుత్వం అండగా ఉంటుందనే భరో సాను అధికార యంత్రాంగం కల్పించా లని మంత్రి పేర్కున్నారు.పెన్నా పరివాహా మండలాలైన చేజర్ల,అనంతసాగరం, సంగం మండలాల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.బీరాపేరు, బొగ్గేరు, పెన్నా నది సమీపంలో మండలాలలోని గ్రామాల్లోని సచివాలయాల్లో ముందస్తు రేషన్ సరుకులు సిద్దంగా ఉంచుకోవాలని అన్నారు.ఎటువంటి ము ప్పునైనా ఎదుర్కునేందుకు రెవిన్యూ,పోలీసు యంత్రాంగం సిద్దంగా ఉండాలని సూచించారు. రాకపోకలు స్తంభించే వీర్లగుడిపాడు గ్రామంపై ప్రత్యేకదృష్టి పెట్టి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూ చించారు. రెవిన్యూ పోలీసు బృందాలను ఏర్పాటు చేయాలని ఆర్‌డిఓ,డిఎస్‌పి కి సూచించారు. ఈకార్యక్రమంలో ఆర్‌డిఓ పావనీ, ఆత్మకూరు డిఎస్‌పి వేణుగోపాల్ , తాళ్లూరు గిరినాయుడు, కాటమరెడ్డి రవీంద్రరెడ్డి, టిడిపి మండలాద్యక్షులు బాణా శ్రీనివాసులురెడ్డి, సిఐ వేమారెడ్డి, ఎస్ఐ రాజేష్, టిడిపి నాయకులు కర్నాటి రవీంద్రరెడ్డి, సొసైటీ అధ్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాసులుయాదవ్,డైరక్టర్లు పట్టాభిరామిరెడ్డి, జనార్దన్‌రెడ్డి, గునుపూడి గిరి, సీనియర్ నాయకులు వెంగారెడ్డిపాళెం సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు సూరా శ్రీనివాసులురెడ్డి, అన్నారెడ్డిపాళెం నాయకులు మెట్టు విజయకృష్ణారెడ్డి,జెండాదిబ్బ నాయకులు కంచర్ల నారాయణనాయుడు, పర్వతాల వెంకటరత్నం, పవన్, తదితరులు పాల్గొన్నారు.